తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
02 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ

○ వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
○ వినాయక నిమజ్జనం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు,పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ,నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు.నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, మిగతా11లో

## తప్పుడు వార్త రాసిన జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు రద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నమస్తే తెలంగాణ వార్తా లోపలి పేజీలో

## నానో యూరియాను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

**యూరియా కంపెనీ ప్రజల తో మాట్లాడి ధర తగ్గింపు**

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** ప్రస్తుతం యూరియా కోరుతూ ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్ లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం మిగతా11లో




## నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుంది

**కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ( సెప్టెంబర్ 1) జనంసాక్షి:** ఉద్యోగ బాధ్యతలను నిబద్దతతో క్రమశిక్షణతో నిర్వర్తిస్తే అటు ప్రజలు అటు అధికారుల్లో మంచి గుర్తింపు వస్తుందని దురిశెట్టి మనోహర్ విద్యుత్ శాఖ డీఈ గా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో టీజీ ఎంపీడీసీఎల్ డీఈ ఎలక్ట్రిక్ సిటీ ఉద్యోగి దురిశెట్టి మనోహర్ మిగతా 9లో

## ప్రజావాణికి జిల్లా అధికారులంతా రావాల్సిందే

**ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప తన అనుమతి తీసుకుని, మిగతా 9లో





## నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోచారం

**నిజంసాగర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారి, రెండు పంటలకు సరిపడా నీళ్లు అందుబాటులో ఉన్నాయని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి ఆయన ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా మంజీరా నదిలోకి 1,00,243 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిగతా 9లో

# సెప్టెంబర్ 9న ఛలో హైదరాబాదు చేయూత పెన్షన్ దారులు లక్షలాది మంది తరలాలి!

**ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలి..**

**రాయికల్ లో పెన్షన్ దారుల సన్నాహాక సదస్సు..**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ..**





**రాయికల్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** ప్రభుత్వం పై పెన్షన్ దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లక్షల మంది తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాయికల్ మండల కేంద్రంలో శివాజీ రెడ్డి గార్డెన్ లో జరిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ....వికలాంగులకు 6000 వేలు, సమస్త చేయుత పెన్షన్ దారులకు 4000రూపాయలు సెప్టెంబర్ 8 లోపే పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వం నిలదీస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని మహాజననేత హెచ్చరించారు.

సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, రాయికల్ మండలం ఇంచార్జ్ నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్, దివ్యాంగుల మండల అధ్యక్షులు సామర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఎంఎస్పి జిల్లాఉపాధ్యక్షులు బోనగిరి కిసాన్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు మత్తు, మీసాల సాయిలు, బెక్కం వెంకటేష్, పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్లబ్యూరో, సెప్టెంబర్ 01,(జనంసాక్షి)** ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట,సెప్టెంబర్ 1 (జనం సాక్షి):**రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు సోమవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ,వాన,చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్హానోద్దిన్ మహేముత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రామలక్ష్మి పల్లెలో దెబ్బతిన్న వరి పైరు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 01 (జనం సాక్షి):**ఉప్పొంగిన మానేరు అన్నదాత కన్నీరు మానేరు వాగులో వచ్చిన భారీ వరద పంటలపై పంజా విసిరింది. వరి పత్తి కూరగాయల పంటలు పూత గొలుసు దశలో పచ్చగా కలకలాడుతున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన వరదలతో మొత్తం అంత తుడిచిపెట్టుకుపోయి. ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయ శాఖ పంట నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసింది వాగు పరివాహ ప్రాంతంలో జిల్లాలో.562 ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. నష్టం జరిగిన రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. కొండాపూర్, ఆవునూర్, తురకపల్లె, రామలక్ష్మపల్లె, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని మాజీ సర్పంచి దమ్మ రవీందర్ రెడ్డి కోరుతున్నారు

# యూరియా కోసం లైను కట్టిన రైతన్నలు

## రైతులకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 1 (జనంసాక్షి)** వేములవాడలో యూరియా కొరత, ఎరువుల కోసం ఫర్టిలైజర్ దుకాణాల ముందు లైన్ లో నిల్చున్న రైతన్నలు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంట పొలాలకు సరైన సమయానికి యూరియా లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఎరువుల దుకాణాల వద్ద ఉదయం నుండి లైన్లో నిలుచున్నామని ఒక్కొక్క రైతుకు ఒకటే యూరియా బస్తా ఇవ్వడం ఇబ్బంది జరుగుతుం దన్నారు. గత కొన్ని రోజులుగాయూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా మని ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు వేడుకుంటు న్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో పలు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద ఉన్న మహిళలకు, రైతులకు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ అందజేశారు. రైతుల పక్షానా బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు లు మాట్లడుతూ రైతులకు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఏ గోస పడ్డారో ఆవిధంగానే నీళ్లకోసం,కరెంట్ కోసం ఇప్పటి యూరియా కోసం ఆనాటి రోజులు వచ్చాయన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఏడ్చిన ఏవుసం వల్ల ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని విమర్శించారు.వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు లైన్ లో నిల్చున్న వ్యక్తులు రైతులు కారని కావాలని చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కండ్లు ఉండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టి ఉందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కోరత లేదనీ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.మొన్న స్థానిక ఎమ్మెల్యే స్వంత గ్రామం రుద్రంగిలో,నిన్న మొన్న చందుర్తిలో,ఎల్లారెడ్డి పేట, వేములవాడ నియెజకవర్గ కేంద్రంలో యూరియా కోసం బారులు తిరరానీ ,క్యూలో నిల్చున్న రైతులే స్వయానా 10 యేండ్లల్లో ఎప్పుడు క్యూలో నిల్చోలేదనీ అంటున్నారనీ ప్రశ్నించారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ యూరియా కోరత సృష్టించి రైతులను ఆరిగోస పెడుతున్నారనీ మండిపడ్డారు. ఇకనైనా సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టి తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు గోస్కుల రవి,నాయకులు ఈర్లపల్లి రాజు,మారం కుమార్,శ్రీకాంత్ గౌడ్,నిరటి మల్లేశం,ఆంజత్ పాష,మంతె సందీప్,ఆసద్,పోతు ఆనీల్,షాహిద్,కోమిరె వెంకట సాయి,ఉమర్,రాజు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం హర్షనీయం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాండ్లు

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని గవర్నర్ ఆమోది ంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాండ్లు డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చేస్తున్న కృషిని ఆయన అభినందనలు తెలుపుతూ కొనియాడారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకై కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు, సీతక్కకు కొండ సురేఖలకు బిసి సంక్షేమ సంఘం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు, సీనియర్ నాయకులు చెక్కి కైలాసం, కోడం రవీందర్, సామల తిరుపతి, దండుఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# హైమస్ లైట్ నిర్మాణానికి భూమి పూజ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1,(జనం సాక్షి )** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వారి ఎంపీ నిధుల నుండి మంజూరు చేసిన హైమస్ లైట్ పనులను సోమవారం నాడు మండలం లోని ఎర్దండి గ్రామంలో నంది చౌరస్తా వద్ద భాజపా మండల అధ్యక్షులు బాయ లింగారెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించి, వీలైనంత తొందరగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జకరయ్య ,మండల కార్యవర్గ సభ్యులు వెంకటేష్ , రాజు ఎంపీటీసీ రాధా గణేష్ ,బూత్ అధ్యక్షులు సంతోష్, చక్రి, వరుణ్ రాజు, భాజపా నాయకులు గాండ్ల రాజేందర్,సంఘ సభ్యులు నిరటి రత్నం, రవి, బట్టు రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# యువసేన యూత్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదానం

**మేడిపెల్లి,సెప్టెంబర్ 1(జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన యువసేన యూత్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరంల లాగే ఈ సంవత్సరం కుడాగణపతి నవరాత్రులు సంధర్భంగా యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేయాలని ఆకలితో అలమటించే వారికి భోజనం పెట్టడంది వ్యాంగులకు , కుటుంబాలకు దూరమైన వృద్దులకు , అనాథలకు అన్నదానం చేయాలనిభావి ంచి జగిత్యాల జిల్లా లోని భగినీ నివేదిత సేవ సమితి లో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగి ంది. పిల్లలతో కలిసి యూత్ సభ్యులు భోజనం చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మేధస్వి పుట్టినరోజుకి

## విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణి



**కథలాపూర్,సెప్టెంబర్ 1, (జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని యు పి ఎస్ పోసానిపేట పాఠశాలకు దోతుల అశోక్ ధనలక్ష్మి గార్ల కుమార్తె మేధస్వి మొదటి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 7000 రూపాయలు విలువగల నోటు పుస్తకాలు పెన్నులు మరియు చాకులెట్స్ అందించడం జరిగింది. మేధస్వి కి మా పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు గుండెటి రవికుమార్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ ఎంజీ రెడ్డి, మరియు యూత్ సభ్యులు అజారుద్దీన్, రాజేందర్,నరేష్, రవి, శేఖర్, రమేష్, దేవయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ద్వారా నిరుద్యోగులకు శిక్షణ

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01 (జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను అందించడానికి కృషి చేస్తోందని, ఈ ప్రయత్నంలో భాగంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రాంతీయ కేంద్రాన్ని నిజామాబాద్ నగరంలోని ఐటీ టవర్స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ప్రాంతీయ కేంద్రాల ముఖ్య అధికారి సవీన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ ద్వారా ఉన్నత స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. తద్వారా వారు మంచి ఉద్యోగ అవకాశాలను పొందగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల రిలేషన్షిప్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉద్యోగాలకు సిద్ధం కావాలని యువతకు పిలుపునిచ్చారు. టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు అవసరమైన అర్థమెటిక్ మరియు లాజికల్ రీజనింగ్‌పై సమగ్ర శిక్షణ ఉంటుందని, అదేవిధంగా సాంకేతిక శిక్షణలో భాగంగా జావా, డేటా బేస్, పైథాన్ వంటి ఆధునిక టెక్నాలజీలపై శిక్షణ ఉంటుందని అన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ, అన్ని రకాల ఉద్యోగాలకు అవసరమైన ఇతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఐసెట్ కోచింగ్ కూడా అందుబాటులో ఉందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిజామాబాద్ లోని టాస్క్ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించి, దరఖాస్తు రుసుము 599 రూపాయలను చెల్లించి శిక్షణ కార్యక్రమాలలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. పైన తెలిపిన శిక్షణ కార్యక్రమాల యొక్క కొత్త బ్యాచ్‌లు ప్రతి నెలా ప్రారంభమవుతాయి. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, రిజిస్టర్ కు అఖరు తేది ఈ నెల 8 అని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది నెంబర్ లకు 9154252588, 7013675052 సంప్రదించాలని అన్నారు.

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రాంపెల్లి కిష్టయ్య మృతి

### అధికారిక పూర్వక నివాళి అర్పిస్తున్న మంథని ఆర్డీవో



**మంథని, (జనంసాక్షి) :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు రాంపెల్లి కిష్టయ్య (99) ఆదివారం స్వర్గస్తులయ్యారు. మంథనికి చెందిన ఆయన నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల్లో ఒకరు. స్వామి రామానంద తీర్థ శిష్యరికంలో రజాకార్ల ఆగడాలను అరికట్టేందుకు ఏర్పడిన సాయుధ దళం లో సభ్యుడిగా చేరి మహారాష్ట్ర లోని సిరోంచా లో ఆయుధ శిక్షణ కూడా తీసుకున్నారు. తెలంగాణ విమోచన అనంతరం విద్యాశాఖ లో నాజర్ గా పనిచేసిన ఆయన రిటైర్డ్ అనంతరం మంథని ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. పలు సాంఘిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఆయన మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ స్పీకర్ శ్రీపాద రావుకు అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు దగ్గరి బంధువు. కొద్ది రోజులుగా అస్వస్థకు గురైన ఆయన ఆదివారం హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. నడివీధిలో గల స్వగృహానికి తరలించారు. ఆయన మృతదేహానికి ఆర్డీవో సురేష్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి అధికారపూర్వక నివాళి అర్పించారు

## యూరియా కోసం తిప్పలు.. క్యూలో మండల రైతులు



**ముత్తారం సెప్టెంబర్ 01(జనంసాక్షి)** యూరియా కోసం రైతులు పడుతున్న తిప్పలు వర్ణనాతీతం. సాగు చేసిన పంటలకు యూరియా అందుబాటులో ఉండకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి 270 బస్తాల యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు సోమవారం ఉదయాన్నే పెద్ద సంఖ్యలో యూరియా కోసం గోదాం వద్దకు వచ్చిన రైతులు క్యూలైన్‌లో ఉన్నారు.సంఘం సిబ్బంది ఉదయం 10 గంటలకు వచ్చి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఒక్కో రైతుకు రెండు బస్తాల ఇస్తున్నట్లు సిఈఓ ప్రసాద్ తెలిపారు.యూరియా మండలంలో లేకపోవడంతో మహిళా రైతులు సైతం క్యూలైన్లో ఉన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా కొరత పై మండిపడుతున్నారు.యూరియా పై ప్రణాళిక లేకపోవడం వల్లే తమకు యూరియా కష్టాలు వచ్చాయని రైతులు అంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పంటలకు సరిపడే యూరియా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## ఆశాల అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేసిన ఎడపల్లి పోలీసులు



### అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలింపు

**ఎడపల్లి, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 చెల్లించాలని డిమాండుతో సోమవారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని ఎడపల్లి పోలీసులు భగ్నం చేశారు. ఈ మేరకు హైదరాబాదుకు ఆశా కార్యకర్తలను వెళ్ళనీయకుండా రాత్రి వేళలోనే వారిని ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజమణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు న్యాయం చేస్తా అంటూ మోసం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 చెల్లించాలని న్యాయమైన కోరికలను తీర్చకుండా ముఖ్యమంత్రి వారితో వెట్టి చాకిరి చేయించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. సమస్యల సాధనలో అసెంబ్లీ ముట్టడికి నేడు పిలుపునివ్వగా ఆశా కార్యకర్తలను రాత్రి వేళలో పోలీస్ స్టేషన్ తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 చెల్లించడంతోపాటు ఇతర న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని రాజమణి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచశీల మండల అధ్యక్షురాలు టి విజయ, కె విజయ కుమారి, డి పద్మ, టి సుజాత మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

### తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్

**సైదాపూర్ సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** పెన్షన్ బిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని సిపిఎస్ విధానం రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటిన సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిందని సెప్టెంబర్ ఒకటిని చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. సిపిఎస్ విధానంతో ఉద్యోగికి అతని కుటుంబ సభ్యులకు ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేదన్నారు. పెన్షన్ సౌకర్యం లేక పదవీ విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగులు వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పొందపరచిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసే వరకు సిపిఎస్ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపస్ మండల అధ్యక్షులు ద్యావనపల్లి శ్రీకాంత్ రావు ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు సమ్మయ్య సుధాకర్ హరియా నిర్మల అనిత సుజాత తదితరులు పాల్గొన్నారు.



## రేపే నిజామాబాదులో టాస్క్ i4టీవై ఐడియాథాన్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01 (జనం సాక్షి) :** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) జిల్లాలోని యువత మరియు అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించడానికి i4టీవై (ఇన్నోవేషన్స్ ఫర్ తెలంగాణస్ యూత్) ఫిజికల్ ఐడియాథాన్‌ను నిర్వహిస్తుంది.. "సామాజిక ఆవిష్కరణలు – సరళమైన జీవితానికి" అనే థీమ్‌తో ఈ కార్యక్రమం సెప్టెంబర్ 2, 2025న గిరి రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ ఐడియాథాన్ 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల వారు, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి మరియు సమాజాభివృద్ధికి దోహదపడే వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి, వ్యవస్థాపక విద్యను ప్రజాస్వామ్యీకరించడానికి కీలకమైన వేదికగా పనిచేస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లాల్లోని అన్ని కళాశాలలకు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి, సహచరులతో నెట్‌వర్క్‌ను ఏర్పరచుకోవడానికి మరియు శక్తివంతమైన వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు పునాది వేయాలని మేము ఔత్సాహిక ఆవిష్కర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, యువత మరియు అధ్యాపకులు సమస్య పరిష్కారం మరియు ఆలోచనల ఉత్పత్తిలో విలువైన అనుభవాన్ని పొందడమే కాకుండా, వారి కమ్యూనిటీలలో సానుకూల మార్పు మరియు ఆవిష్కరణలను నడిపించే భవిష్యత్ వ్యవస్థాపకుల నెట్‌వర్క్‌లో భాగమవుతారని, అర్హులైన వారందరి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం కోసం మేము ఎదురుచూస్తున్నామన్నారు. కావున, ప్రతి కళాశాల ఈ కార్యక్రమంలోవిధిగా పాల్గొని, మీ కళాశాల కూడా ఒక వ్యవస్థాపక విద్యను ప్రజాస్వామ్యీకరించడానికి కీలకమైన వేదికగా ఉంటుందన్నారు.

## మేడపాటి ప్రకాష్ రెడ్డికి ఘన సన్మానం



**ఎడపల్లి, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డికి సోమవారం ఎడపల్లి మండల బిజెపి నాయకులు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మేడపాటి ప్రకాష్ రెడ్డిని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, శివాజీ ఫౌండేషన్ చైర్మన్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్)అధ్వర్యంలో ఘనంగా సన్మానించడంతోపాటు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్, ప్యాట గంగాధర్, లక్ష్మణ్ గౌడ్, కంజరి అభినవ్, ద్యాకం సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు పాదయాత్ర

**ముస్తాబాద్ సెప్టెంబర్ 01 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం చెందిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి రాజు గురుస్వామి ఆధ్వర్యంలో మాల ధారణ శబరిమలకు పాదయాత్రగా వెళ్లారు శుక్రవారం ముసాయిపేట 273, కిలోమీటర్లు చేరుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ రావు శుక్రవారం తెలిపారు పాదయాత్ర 15వ రోజుకు చేరుకున్నట్లు పేర్కొన్నారు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి మండల అధ్యక్షులు అంజగౌడ్ ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి ఉపాధ్యక్షులు నాగరాజు, కాంపెల్లి శ్రీనివాస్, నందు రావు, రసమడుగు వెంకటేశ్వరరావు 36 మంది అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భక్తి శ్రద్దలతో గణపతి మండపం వద్ద హెూమం, అన్నదానం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో భక్తి శ్రద్దలతో హెూమం నిర్వహించారు. సోమవారం స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోగల శ్రీ లక్ష్మిగణపతి మండలి వద్ద వర్తకులు పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు గణపతికి పూజలు నిర్వహించి ఆనంతరం హెూమం నిర్వహించారు. ఆనంతరం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, ఎర బెల్లి సంపత్‌రావు, కండెం సురేష్, బల్లికొండ రవీందర్, మంద మహేందర్ రెడ్డి, యార్లగడ్డ రాంబాబు, పోన్నమనేని మధుసూధన్ రావు, బండి కుమారస్వామి, మిట్టపల్లి సుధాకర్, రాజు, అశోక్, పవన్, బాలాజీ, ఓంకార్, క్రాంతికుమార్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ -2 ఏరియా లో 111 శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జిఎం శ్రీ బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఆగస్టు మాసానికి సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. ఆగస్టు మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 5,78,400 టన్నులకుగాను 6,44,655 టన్నులు ( 111శాతం), ఓబీ వెలికితీతలో 39,00,000 క్యుబిక్ మీటర్ల గాను 43,41,916 క్యూభిక్ మీటర్లతో 111శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025 -26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 25,66,300 టన్నులకు గాను 33,02,189 టన్నులు ( 129శాతం), ఓబీ వెలికితీతలో 2,36, 50,000 క్యుబిక్ మీటర్లగాను 2,36,50,000 క్యూభిక్ మీటర్లతో 97శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమం కొరకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా కార్మికుల నివాసం కొరకు క్వార్టర్ కౌన్సిలింగ్‌ను ఆగస్టు నెలలో రెండుసార్లు (ఆగస్టు 2వ తేదీ మరియు ఆగస్టు 26వ తేదీన) నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తితోపాటుగా సంక్షేమంలో భాగంగా ఉద్యోగులకు ఆగస్టు మాసంలో రెండుసార్లు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడమే కాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది, అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరములో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు ఆయన తెలిపారు.

## రుద్రంగి మండలానికి 47.25 కోట్లతో నూతన సబ్ స్టేషన్ మంజూరు

**రుద్రంగి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 132/33 కేవి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.47 కోట్ల 25 లక్షల వ్యయంతో 132/33 కేవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ మంజూరైందని సీఎండీ కృష్ణా భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా రూ.22 కోట్లు 47 లక్షల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు.అలాగే కథలపూర్ నుండి రుద్రంగి మండల కేంద్రానికి విద్యుత్ సరఫరా కోసం రూ.17 కోట్లు 76 లక్షలతో విద్యుత్ లైన్లు, ఫైబర్ కేబుల్ వ్యవస్థ కోసం రూ.1 కోటి 20 లక్షలు, ఇతర అవసరమైన పరికరాల కోసం రూ.1 కోటి 92 లక్షలు కేటాయించారు.ఈ నూతన సబ్ స్టేషన్ మంజూరు కావడం పట్ల రుద్రంగి మండల ప్రజలు, ముఖ్యంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా మండలంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లోపించడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడినట్టు వారు పేర్కొన్నారు. కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని రైతులు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నూతన సబ్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క సహాయ సహకారాలతో, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కృషితో సాధ్యపడిందీ.. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన ప్రయత్నాలతో సబ్ స్టేషన్ మంజూరైందని ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.సబ్ స్టేషన్ ఏర్పాటుతో రుద్రంగి మండలం సమగ్ర అభివృద్ధిలో మరో మెట్టు ఎక్కినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్తులో అంతరాయం,లో వోల్టేజ్ సమస్యలు ఎదురు కాకుండా మంచి విద్యుత్ సరఫరాకు ఇది దోహదపడనుంది.

## అధిక వర్షాలకు చెడిపోయిన బ్రిడ్జిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జి పై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. అనంతరం పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా పగద్భాందిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది. మరియు వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ ను ఆదేశించినారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించినారు.అలాగే అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు.

# రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతతో బీసీలకు న్యాయం

- **రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం**
- **బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ**



**ఆర్మూర్ సెప్టెంబర్ 01 ( జనంసాక్షి):**బీసీలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హర్షణీయమని, బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం శ్రమిస్తూ కృషి చేస్తున్న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అటవీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా థోండి రమణ ఓ ప్రకటనాతో తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42% వర్తించేలా సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని, బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఆదివారం అసెంబ్లీలో కేబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకొని బలహీన వర్గాల ప్రజా ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీలో ఉన్న బలహీన వర్గాల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఓబీసీలు ఉన్న ప్రతి రాజకీయ పార్టీ బీజేపీ విధానాలకు బలహీన వర్గాల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసన తెలుపుతూ కేంద్రంలో బీజేపీని గద్దెదించేవరకు బీసీలు అందరూ ఏకమై పోరాడాలని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్ర అధికారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం. తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత విచక్షణ అధికారాలు కలిగిన అత్యున్నతమైన పదవి దేశంలోనే ప్రథమ పౌరులు రాష్ట్రపతి అలాంటి గౌరవప్రదమైన పదవిని కూడా రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు బిజెపి వాడుకుంటుందని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ విధానాలు మార్చుకొని రాజకీయ దురుద్దేశంతో కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్థిక అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టాలను రూపొందించి ఓబీసీలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఆర్మూర్ పట్టణ ఓ బీసీల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే ఆర్మూర్ అభివృద్ధికై అహర్నిశలు ప్రయత్నం చేస్తున్న డైనమిక్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాబోవు సంస్థ గత ఎన్నికల్లో అధిక మొత్తంలో బీసీల ను ఎన్నుకొని మున్సిపాలిటీ కైవసం చేసుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిన్న శాసనసభలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును మంత్రి సీతక్క, సభలో ప్రవేశపెట్టారు. ఓబీసీ పట్టణ అధ్యక్షులు థోండి రమణ మాట్లాడుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బీసీ బిల్ ఆమోదం తెలిపిన శాసన సభ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్ కుమార్ కి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, బిసి మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, అందరికీ అభినందనలు తెలియజేశారు.

## మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ సిబ్బంది జీతాల కోసం ఆందోళన

### ఆరు నెలలుగా వేతనాల్లేక తీవ్ర ఇబ్బందులు

**రాయికల్ సెప్టెంబర్ 1(జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికంప్యూటర్ ఆపరేటర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, అటెండర్లు,వాచ్మెన్లు ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న జీతాలతోనే కుటుంబ పోషణ సాగిస్తున్న ఈ సిబ్బంది, నెలల తరబడి జీతాలు రాకపోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తిందని వాపోతున్నారు. ప్రయాణ ఖర్చులకే డబ్బులు లేక స్కూల్‌కు హాజరు కావడం కష్టమవుతోందని తెలిపారు. అందువల్ల సెప్టెంబర్ 1 నుండి జీతాలు అందేవరకు విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు.మోడల్ స్కూల్ నిర్వహణలో ఈ సిబ్బందే కీలకమని తల్లిదండ్రులు గుర్తుచేస్తున్నారు.ఒక్కో స్కూల్లో సగటున 700 మంది విద్యార్థులు ఉండగా,వారి నిత్య నిర్వహణకు కేవలం ఒక్కో ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్, వాచ్ మెన్ పై ఆధారపడాల్సి వస్తుంది. వీరి గైర్హాజరు పాఠశాలల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపనుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఔట్సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# టాలెంట్ టెస్టులో గర్రెపల్లి విద్యార్థిని ప్రతిభ



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ క్విజ్ టెస్ట్ లో గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జే శ్రీనిధి 40 మార్కులకు గాను 32 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలవడం మే కాకుండా ఈనెల 3 తేదీలో జిల్లా స్థాయిలో జరగబోవు టాలెంట్ టెస్ట్ కు ఎంపికయినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వి అంజయ్య, మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మండల స్థాయిలో జరిగిన మ్యాస్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ జూనియర్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీకి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.విద్య వికాసానికి పునాదని, ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడు లక్ష సాధన కష్టతరమైనది కాదని తన శక్తిని వినియోగించుకున్నట్లయితే సాధ్యం కానిది ఏమీ లేదన్నారు.విద్య అనేది మనిషి యొక్క మూర్తిమత్వాన్ని ఇనుమడింప చేయడమే కాక మనిషిని ప్రగతిపతంలో తీసుకెళ్తుంధని,ఆదిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని, తమ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో ఏడు విభాగాల్లో పథకాలు గెలుచుకోవడం గర్వకారణమన్నారు. తమ పాఠశాలలో ఇటీవలే ప్రతిష్టాత్మకంగా స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లిని ఏర్పాటు చేశామని,దానిని విద్యార్థులే నడుపుతున్నారని , బ్యాంకింగ్ సేవలు,ఆర్థిక క్రమశిక్షణను ఒక ప్రణాళిక బద్దంగా విద్యార్థులకు నేర్పుతున్నామని , ఆ బ్యాంకులో జే శ్రీనిధి క్యాషియర్ గా పనిచేస్తున్నదన్నారు.విద్యార్థిని జే శ్రీ నిధి నీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో తానిపర్తి తిరుపతిం -ావు తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద పడాల ప్రత్యేక పూజలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్01(జనంసాక్షి)** : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని నారాయణపూర్ గణేష్ మండపం వద్ద సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు మండల రమేష్ , రైత్ సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న,తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు దాసరి సతీష్, కుమార్ తదితరులు పాల్గొనగా, యువ చైతన్య యూత్ వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమంలో పడాల అజయ్ గౌడ్, పన్నాల రామన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లేపల్లి శంకర్, సదానందం,తోపాటు గ్రామ ప్రజలు యువకులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకే పాఠశాల.. రెండు పేర్లు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01 (జనం సాక్షి) :**ఒకే పాఠశాలను రెండు పేర్లతో నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున "కరుణ్య పాఠ శాల" పేరుతోనూ, "ఎన్ ఎస్ఆర్ ఇంపల్స్ పాఠ శాల" పేరుతోనూ నడుపుతున్నారన్నరని, తెలంగాణ విద్యార్థి పరిషత్ నిజామాబాద్ జిల్లా కమిటీ మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ ఒకే పాఠశాలను రెండు పేర్లతో నడిపి మోసం చేస్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ పాఠశాల పేరుతో ఎలాంటి అనుమతి లేకపోవడంతో, ఆ గుర్తింపును రద్దు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసినందుకు కారుణ్య యాజ మాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వెంటనే ఎంఈఓ వెంటనే చర్యలు తీసుకోవాలి ఫ్లెక్సీలను తొలగించాలని, లేని పక్షంలో తెలంగాణవిద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో తొలగిస్తామని హెచ్చరించారు



## ప్రజావాణికి ప్రధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు .సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు లను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపు తూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలోకామారెడ్డిఆర్డీఓవీణ,వివిధశాఖలజిల్లాఅధికారులుపాల్గొన్నారు

## గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 01(జనంసాక్షి) : సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో సోమవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపంలో కొలువుదీరిన విగ్నేశ్వరుడికి భక్తులతో కలసి విశేష పూజలు నిర్వహించిన అనంతరం, క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు తన సొంత ఖర్చు 15 వేల రూపాయలతో సుమారు 300 మంది గణేశుడి భక్తులకు క్లబ్ ప్రతినిధులతో కలిసి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, ఎరబెల్లి సుధీర్ రావు, తమ్మనవేని సతీష్, దీకొండ భూమేష్, పిట్టల వెంకటేష్, రాయిల్ల నవీన్, తాటిపెల్లి రాజు, కన్నం రమేష్ గౌడ్ పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలని నిరసన



**ముత్తారం సెప్టెంబర్ 01(జనంసాక్షి)** తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో ఉద్యోగ,అధ్యాపకులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానమైన ఓపిఎస్ జీవోను అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు సోమవారం రోజున ఎంపీడీఓ కార్యాలయం,జూనియర్ కళాశాల ఎదుట ఎదురేదురుగా ఉద్యోగులు,అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వలన ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగ,ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి ఫలితం లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అధ్యాపకుల జీవితాలను ఆలోచించి సిపిఎస్ జీవోను రద్దు చేయాలని కోరుతున్నామన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడివో సురేష్, ఎంపీవో,పిఆర్ ఏఈ జగదీష్ పంచాయితీ కార్యదర్శులు రాజేందర్, మల్లేశ్వరిరవీందర్, సతీష్,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి ఎన్ ఎల్ రావు, జంగపెల్లి రాజేశం,లింగమూర్తి, పూర్ణచందర్,బన్సీలాల్,జయ, జరుష,శ్రీనివాస్, వెంకట కృష్ణ రెడ్డి, రాజానర్సు,అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రచయితల సంఘం కాళోజీ పురస్కారం



**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** తెలంగాణ రచయితల సంఘం గత తొమ్మిదేళ్లుగా ప్రధానం చేస్తు న్న కాళోజీ నారాయణరావు పురస్కారాన్ని 2024 2025 లకు గాను మొగిలి స్వామి రాజ్, పప్పుల రాజిరెడ్డిలను ఎంపిక చేసినట్లు తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాన్ని 2024 కు గాను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసి అభ్యుదయ కవి మొగిలి స్వామిరాజ్ ను ఎంపిక చేయడం జరిగింది. వీరు అభ్యుదయ సాహిత్య సృజన చేస్తూ సమకాలిన సామాజిక అంశాలపై విరివిగా కవితలు రాశారు. నిశ్శబ్ద రహస్యాలు, నిప్పు కణికలు వంటి కవితా సంపుటాలు వెలువరించారు. 2025 కు గాను ఉమ్మడి మెదక్ జిల్లా వాసి పద్యకవి పప్పుల రాజిరెడ్డిని ఎంపిక చేయడం జరిగింది. సిద్దిపేట జిల్లా సాహిత్య చరిత్రతో పాటు వరద గూడు, ఆనవాలు ,గంగాళం ,పద్య నీరాజనం లాంటి ఆలోచనాత్మకమైన రచనలు మానవ జీవన విలువలపై కవిత్వం రాశారు. కాళోజీ పేరిట ఇస్తున్న ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషమని గ్రహీతలు తెలిపారు. పురస్కార ప్రధానోత్సవ వివరాలు త్వరలో తెలుపుతామని కొత్త అనిల్ కుమార్ చెప్పారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలకు జిల్లా కార్యవర్గ సభ్యులు దొమ్మాటి శంకర్ ప్రసాద్, కాందూరి వేంకటేశ్వర్లు,నీలగిరి అనిత,కలకుంట జలజ, దెబ్బట రాజా రామ్ గంగాధర్ కరీంనగర్క వేత్తలు అభినందనలు తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి



**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు బోధన్ నియోజకవర్గం లోని నవీపేట్ రెంజల్ రెంజల్ బోధన్ ఉమ్మడి మండలాలకు చెందిన 1500 మంది బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడపాటి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, బోధన్ ఉమ్మడి మండలంలోని ఖాజాపూర్, హున్స, మందర్న, కొప్పర్గ హంగర్గ గ్రామాలకు ముంపు బారి నుండి విముక్తి కలిగించేందుకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. అలాగే ముంపు గురైన ప్రాంతాలలో పంట నష్టం అంచనా వేయడంతో పాటు వారికి ఎకరంకు 25000 చెల్లించాలని అలాగే ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ పథకమును వర్తింప చేయడంతో పాటు అదనంగా డబ్బులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, బోధన్ మండల బిజెపి అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, సాలూర మండల అధ్యక్షుడు రావుబ గంగాధర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌతమినగర్ కంపోస్ట్ యార్డ్‌లో వేస్ట్ టూ ఆడిట్

## కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి)జె.అరుణ శ్రీ ఆదేశాల మేరకు గౌతమినగర్ కంపోస్ట్ యార్డ్‌లో వేస్ట్ టూ ఆడిట్ నిర్వహించారు. క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్‌గా గుర్తించిన మల్కాపూర్ చెరువు శిఖంలో గత కొన్నాళ్లుగా కుప్పలుగా నిలిచివున్న ఉన్న చెత్తను, తుప్పలను జెసిబి యంత్రం సహాయంతో తొలగించి చదును చేశారు.ఈ కార్యక్రమాలను నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పర్యవేక్షించగా సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రంగు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి

## సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల



**గోదావరిఖని, జనంసాక్షి :** గ్రంథాలయాలను వినియోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమతా గ్రంథాలయ నిర్వాహకు రాలు టీచర్ ప్రమీల సోమవారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను జ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాల వైపు చైతన్యం చేసేటటువంటి దిశగా సమత గ్రంథాలయ అన్నారు.ఈ లైబ్రరీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి వచ్చే విద్యార్థులు చెబుతున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళలో ఇక్కడికి వచ్చి ఈ లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవడం జరుగుతుందన్నారు.లైబ్రరీలో భారత రాజ్యాంగం, చరిత్ర పుస్తకాలు ,కథల పుస్తకాలు, నీతి పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు,ఇంకా చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.పరిసర ప్రాంత పాఠకులు విద్యార్థిని విద్యార్థులు వచ్చి చదువుకోవాలని కోరారు.

# నిబంధనలపై భద్రతా వర్క్‌షాప్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి డైరెక్టర్ (పీ అండ్ పీ), జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ సూచనల మేరకు ఆర్జీ-1 ఏరియా సెమినార్‌హాల్‌లో డీజీఎంఎస్ అధికారులతో సోమవారం రక్షణ వర్క్‌షాప్ నిర్వహించారు.మ్యాన్ రైడింగ్ చేయిర్ కార్ సిస్టమ్ వినియోగ అనుమతులు అండ్ డంపర్లు బ్రేకింగ్ సిస్టమ్‌లు చట్టబద్ధమైన నిబంధనలపై భద్రతా వర్క్‌షాప్ చేపట్టారు.ఈ వర్క్‌షాప్‌లో డీఎంఎస్ (మెకానికల్) పీకే జైన్, డీడీఎంఎస్ (మెకానికల్) దిలీప్‌కుమార్, జీఎం (అండర్ మైన్స్) రఘురామ్‌రెడ్డి, జీఎం (సేఫ్టీ) ఆర్జీ రీజియన్ మధుసుధన్, ఆర్జీ రీజియన్ శ్రీరాంపూర్ ఏరియాల ఏజెంట్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, కాలరీ మేనేజర్, అన్ని ప్రాంతాల భద్రతా అధికారులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద కుంకుమ పూజ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ యాదవ సంఘం గణపతి మండపం వద్ద సాగరాచార్యుల వేదమంత్రాలతో సోమవారం మహోత్సాహంగా కుంకుమ పూజ నిర్వహించారు. గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గణపతి స్వామివారిని దర్శించుకొని పూజలు చేసుకున్నారు. అనంతరం భక్తులందరికీ విగ్రహ మరియు అన్న ప్రసాద వితరణ దాతలు శీలం లక్ష్మణ్ ,కురుమల్ల కుమార్, బనుక అంజన్న,బుట్టి రాజయ్య, శీలం ఓదెలు(మల్లేష్), పంజాల హరీష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ చేయబడింది. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, మహిళా సభ్యులందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజానీకాన్ని తక్షణమే ఆదుకోవాలి



**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గత నెల 26 తారీకు నుండి 29 వరకు భారీగా కురిసిన వర్షాలతో నిజాం సాగర్ కు విపరీతమైన వరద ప్రవాహము మూలంగా నీటిని మంజీరా నదిలోకి వదలడం మూలంగా మంజీరా నది పరివాహక ప్రాంతమైనటువంటి గ్రామాలు, పొలాలు నీట మునిగి ప్రజలు, పంటలు తీవ్రమైన రాష్ట్రానికి గురయ్యారు. సోమవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండల ంలోని కల్దుర్కి, సిద్ధాపూర్, ఖద్గం, హంగర్గా, కోపర్గా గ్రామాలను పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నాయకులు ఎం. నరేందర్ మాట్లాడుతూ కల్దుర్కిలో 300 ఎకరాల వరకు సోయా, వేయి ఎకరాల వరకు వరి పంట నష్టపోయారని, సిద్ధాపూర్, ఖద్గం,కొప్పర్గలలో 50 % నష్టం జరిగిందని, హంగర్గలో 1400 ఎకరాలలో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అక్కడి రైతులతో మాట్లాడి ప్రాథమిక నిర్ధారణకు రావడం జరిగిందని. అదేవిధంగా హంగార్గా గ్రామం నీటితో పూర్తిగా మునిగిపోవడం మూలంగా కట్టు బట్టలతో బయట పడ్డారని వారికి తినటానికి కూడా ఏమీ లేదని ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయము, 50 కిలోల బియ్యం ప్రభుత్వం తక్షణ సహాయము చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ విపరీతమైనటువంటి వర్షం కురవడం పకృతి వైపర్యమే ఐనప్పటికీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నష్టం జరిగిందని. ఇంత జరిగినా ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు వచ్చి ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 25 వేల రూపాయలు, కౌలు రైతులకు కూడా ఇవ్వాలని గ్రామాలలో ఇండ్లు దెబ్బతిన్నటువంటి వారికి ఇందిరమ్మ భరోసా పథకము కింద ఇండ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్,జిల్లా నాయకులు ఎం. వెంకటి, ఎం. సుధాకర్, పి. ఎస్ బాలయ్య, ఎం.డి ఇర్షాద్, బి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు లయన్స్ క్లబ్ సభ్యులు :ఉచిత కంటి వైద్య శిబిరం



**చొప్పదండి, సెప్టెంబర్ 1( జనం సాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో సోమవారం శరత్ మ్యాక్స్ విజన్ కరీంనగర్ సౌజన్యంతో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్, ఎక్సలెంట్ హై స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్ళద్దాలు అవసరం అని వైద్యులు తెలిపారని, వీరిని తదుపరి పరీక్షలకై హాస్పిటల్ కి రెఫెర్ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ తెలిపారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి ఎందుకంటే వారు చదువుకునే వయసులో స్మార్ట్ ఫోన్లు వాడుతుండటం వలన కంటి చూపు దెబ్బ తింటుందనీ వారికి ఆ విషయం పై అవగాహన ఉండదని అవగాహన కల్పించేందుకు చొప్పదండి లయన్స్ క్లబ్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిరిపురం రాజు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పెద్దిలక్ష్మి కాంతం,మహేశుని మల్లేశం, ప్రోగ్రామ్ చైర్మన్ మామిడి రాజేష్ మహేశుని మల్లేశం, సభ్యులు ఇప్పనపల్లి రాజేశం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సిపిఎస్‌కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన



**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం ప్రభుత్వ హైస్కూల్ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెమలి సంజీవ్ కుమార్, విద్యాసాగర్, రాజన్న, రాచప్ప, వెంకట్, రాకేష్, శ్రీకాంత్, కిషోర్, నాగేశ్వర్, వనిత, కామేశ్వరి, ప్రసన్న, రాజ్యలక్ష్మి, సుగాత్రి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో మొదలైన ఎన్నికల హడావుడి

**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనం సాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్న నేపథ్యంలో ఎన్నికలకు క్రింది సిగ్నల్ రావడంతో ఆశావావులకు మరింత ఉత్సాహం పెరిగింది పార్టీల గుర్తింపు ల ప్రమేయం లేకపోయినా మద్దతు ఉంటే బలం పెరగడం ఎన్నికల ప్రచారంలో క్యాడర్ కూడా కలిసి వస్తుందని ఆశావహులు భావిస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అన్ని వర్గాలకు పలకరిస్తూ ఆశాభావలు తిరుగుతున్న తీరు చూసి రాజకీయ నాయకులకు వేడెక్కుతుంది. మండలంలోని పలు గ్రామాలలో సందడి మొదలైంది. సెప్టెంబర్ లో పంచాయితీ నోటిఫికేషన్ వస్తుందని పలువురు నేతలు వెల్లడించడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థులు పై దృష్టి సాధించాయి. ఏ హోటల్ లో చూసిన ఎన్నికల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ బార్లు చూసినా ఎన్నికల ముచ్చట్లు. నేనంటే నేను పోటీలో నిలబడతా సీటు కోసం ,ఫోటో కాల్ కోసం ఎంత డబ్బైనా ఖర్చు పెట్టడాని వెనుకడుగు వేయడం లేదు యువత రాజకీయాల్లోకి రావడానికి కొత్తవారే కనబడుతున్నారు మండల ప్రజలు వేచి చూడాల్సిందే

# బీబీపేట్ చెరువు పనులను పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** జిల్లా ఆశీష్ సాంగ్వాన్ ఆర్ అండ్ బి ఇఇ మోహన్ తో కలిసి సోమవారం బీబీపేట మండలంలో పర్యటించి అధిక వర్షాలతో దెబ్బతిన్న బీబీపేట్ బ్రిడ్జికి చేపట్టిన పునరుద్దరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీబీపేట్ నుండి సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకను అనుసంధానించే ముఖ్యమైన వంతెన ఇదని వంతెన పునరుద్దరణ కోసం నిధుల కొరత లేదని అధికారులు వంతెన పునరుద్దరణ పనులపై మొత్తం దృష్టిపెట్టి యుద్ధప్రాతిపదికన వంతెన పునరుద్దరణ పనులు నిర్వహించి బీబీపేట్ వంతెనను ప్రజల రవాణా కొరకు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆర్ అండ్ బి ఇఇ మోహన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ అబద్ధాలు



**ముస్తాబాద్ సెప్టెంబరు 01 జనం సాక్షి**ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి . మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలను తప్పుతో పట్టే విధంగా అసత్య ఆరోపణలు చేస్తుంది బిఆర్ ఎస్ మీద బురద చల్లేందుకు, రాజకీయ కక్ష తీర్చుకునేందుకు కాంగ్రెస్ విఫలయత్నం చేసింది. సబ్జెక్ట్ లేదు. సంగతి లేదు. ప్రిపరేషన్ అంతకన్నా లేదు.కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ అబద్ధాలు మాట్లాడి అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప వాళ్ళు చేసేది ఏమీ లేదుయూరియా కోసము రైతులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నేరేతినట్టు చూస్తుంది . మహాప్రభో.గ్రామాల్లో తీరని ఎరువుల కొరతగంటల తరబడి క్యూలోనే రైతుల పడిగాపులుప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు.ఇదేం రాజ్యమంటూ అన్నదాతల మండిపాటుయూరియా దొరక్క అన్నదాతలకు వెతలు తప్పడం లేదు. జిల్లాల్లో రోజురోజుకూ కొరత పెరిగిపోతుండటంతో ఆందోళనలు తీవ్రమవుతు న్నాయి. యూరియా ఇప్పించండి మహాప్రభో.. అంటూ రైతన్నలో రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. అధికారులను నిలదీస్తున్నారు. ఇదేమి రాజ్యమంటూ మండిపడుతున్నారు. 20 రోజులైనా సరిపడా యూరియా తెప్పించడంలో విఫలమైం దంటూ నిలదీస్తున్నారు. తమ వద్దకు వచ్చిన ప్రతిపక్ష పార్టీల నేతలకు గోడు చెప్పుకొని కన్నీటి పర్యంతమవుతున్నారు. నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, బస్తా యూరియా కోసం ఇలా గంటల తరబడి క్యూలు కట్టే రోజులు మళ్లీ వస్తాయని అనుకోలేదని వాపోతున్నారు. ప్రజలు త్వరలోనే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో సర్వర్ పాషా, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్. మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ పాల్గొన్నారు

# యూరియా కోసం రైతుల బారులు




**చొప్పదండి, సెప్టెంబర్1 (జనం సాక్షి):** యూరియా కోసం రైతులు పీఏసీసీఏ ల ఎదుట బడి కాపులు కాస్తూ బారులు తీరుతున్నారు . సోమవారం చొప్పదండి ప్రాథమిక సహకారసంఘం పరిధిలోని చొప్పదండికి 900, భూపాల పట్నం 170, రుక్మాపూర్270, చాకుంట 230 వందల బస్తాల యూరియా వచ్చింది. చొప్పదండి పీఏసీసీఎస్ కార్యాలయం ఎదుట సోమవారం తెల్లవారు జాము నుండే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు బారులు తీశారు. కొందరు మహిళలు కూడా వచ్చి లైన్ కట్టారు. పాసు బుక్కు మీద ప్రతి రైతుకు రెండు బస్తాలు చొప్పున పంపిణీ చేస్తున్నారని, అవి కూడ దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు గతంలో ఎరువుల కొరత ఎప్పుడు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్ల రైతులు ఎరువుల కోసం లైన్ కట్టే పరిస్థితి వచ్చిందని రైతులు తెలుపుతున్నారు. చాలా మందికి యూరియా దొరకక పోవడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు. రైతులకు సరిపడా ప్రభుత్వం యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని ఆర్నకుండలో సరిపడా యూరియా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.వారం రోజులలో యూరియా అందరికీ అందిస్తాం..వెల్మ మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్, చొప్పదండిచొప్పదండి ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని రైతులు అందరికీ ఇప్పటివరకు సాధ్యమైనంత వరకు ఎరువులను అందించాం. పొలాలు పొట్ట దశ, పత్తి పంటకు మూడవ దశకు వేయడానికి యూరియా కొరత ఉంది. దురదృష్టం రామడుగు ఎరువుల కారాగారం బందు అవడం, ఇఫ్కో వాళ్లు నానో యూరియాకు వెళ్లిపోవడం వలన యూరియా ఉత్పత్తి తగ్గింది. ఇఫ్కో చైర్మన్ తో మాట్లాడం వారం రోజుల లోపు రైతుల అందరికీ యూరియా అందే విధంగా చూస్తాం. సొసైటీ చరిత్రలో యూరియా కొరత ఇప్పుడున్నంత ఎప్పుడు లేదు.

# బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



**గంభీరావుపేట సెప్టెంబరు 1 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీల స్థూపం వద్ద సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో మొన్న కురిసినటువంటి అతి భారీ వర్షాలకు వరదలో చిక్కుకున్న రైతులను కాపాడడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సంబంధిత కేంద్ర మంత్రులతో చరవాణిలో మాట్లాడి 4 చాప్టర్ లను ఏర్పాటు చేసి వారిని కాపాడడంతో పాటు వరదలో చిక్కుకున్న రైతులను కాపాడడంతో పాటు వరద ప్రభావానికి గురైన నాగయ్య అనే రైతు కుటుంబానికి తన వంతు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఎగువ మానేరు వరద ప్రభావానికి పొలం నష్టపోయిన రైతులకు తన వంతు సహాయంగా సిరిసిల్ల జిల్లా కు పది లక్షల రూపాయలను,, మంజూరు చేసినందుకుగాను బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మండల ప్రజల తరపున మరియు భాజాప మండలం శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శులు మలేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్ పత్తి స్వామి, లక్ష్మీపురం రాజు, గౌడ్ డాక్టర్ సత్యనారాయణ దుంపటి ఎలేందర్ నాగరాజ్ గౌడ్ బోయన్న గారి శ్రీనివాస్, దేవేందర్ యాదవ్ ,నర్సింలు పూల్యా నాయక్, సత్యనారాయణ, శ్రీనివాస్ చారి దేవేందర్ నాయక్ రాజిరెడ్డి భాస్కర్ ,రాజు వెంకటేష్ ,మధు, రాజు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పంట నష్టం అంచనాకు రైతులు సహకరించాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత



**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** సాలుర మండల పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షా లు నిజాంసాగర్ వరద నీరు వల్ల నష్టపోయిన రైతులు పంట నష్టం అంచనాకు సహకరి ంచాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని కేతావత్ శ్వేత స్పష్టం చేశారు. సోమవారం ఆమె ఏఈఓలతో కలిసి మండలంలోని గ్రామాలలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల వారిగా పంట నష్టం అంచనాను వ్యవసాయ శాఖ ఏఈవోలు సర్వే చేపట్టడం జరుగుతుందని ఇందుకు సంబంధిత గ్రామానికి వచ్చేముందు రైతులకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా రైతుకు సంబంధించిన పట్టా పాసు బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాసు బుక్ పత్రాలను సిద్ధం చేసుకుని అధికారులకు అందించాలని ఆమె కోరారు. నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో రైతులు ఎలాంటి అపోహలకు తావివ్వ కుండా అధికారులకు సహకరించాలని మండల వ్యవసాయశాఖ అధికారిని శ్వేత కోరారు.

## మండల స్థాయి చేతిరాత పోటీల ఫలితాలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్



కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01(జనంసాక్షి) : జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పారమిత విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లాస్థాయి చేతిరాత పోటీలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముందుగా మండల స్థాయి చేతిరాత పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల జాబితాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విడుదల చేశారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుండి మొత్తం 584 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా ప్రతీ మండలం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 48 మంది విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఈ విద్యార్థులు ఈ నెల 7న పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు, చేతిరాత నిపుణుడు దిడ్డి అభినవ్ పాల్గొన్నారు.

## సీఎం వ్యక్తిగత సహాయకుడిని పరామర్శించిన

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 01(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి, తండ్రి ఇంటివల మరణించగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, సోమవారం,వారి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం తీర్మాలాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి జైపాల్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీకుందూరు రఘువీర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆడంబరాలకు దూరంగా... వరద బాధితులకు దగ్గరగా

### మేడపాటి జన్మదినం నిత్యవసర సరుకుల పంపిణీ

**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆడంబరాలకు వెళ్లకుండా అకాల వర్షాలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో బోధన్ నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాలను పరిశీలించి వరద బాధితులకు అండగా నిలిచారు. మిట్టపూర్ గ్రామాల్లో సుమారు 1500 మంది కుటుంబాలకు ఎంపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీధర్, ఐటి ఇన్చార్జ్ పిల్లి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి రాదక్క, వివిధ మండలాల అధ్యక్షులు గంగాధర్, పసులోటి గోపికిషన్, కోల ఇంద్రకరణ్, సిర్ప గంగాధర్, సరిన్, యోగేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**బీసీ రిజర్వేషన్లను 42 శాతానికీ పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడంపై డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ లకు 42% రిజర్వేషన్ సాధ్యం చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్రంలో బీసీలకు 42% తోనే ఎన్నికలకు పోతామని ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.కామారెడ్డి పట్టణంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఈరోజు దాన్ని అమలు చేసే భాగంలో ముందడుగు వేయడం తో బీసీలకు న్యాయం జరుగుతుంది అన్నారు. అలాగే సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి మల్లికార్జున కార్గేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మంత్రివర్గానికి శాసనసభ్యులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌడుగుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్,సబ్బని శంకర్, సర్వర్, కిరణ్, సిద్ధిక్,లక్కపతిని గంగాధర్ వున్నారు.

## బూతులు మాట్లాడిన కామారెడ్డి ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**వరదలు వచ్చి కొట్టుకుపోతున్న ప్రజలను ఓవర్ కాన్ఫిడెన్స్ తోనే కామారెడ్డి జి ఆర్ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ కౌండిన్య కాలనీ మునిగిందని బూతు మాటలు మాట్లాడిన కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే తీరు ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టు ఉందన్నారు.నిన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ప్రజల తమ అవసరాలు బాధలు గాథలు తీరనప్పుడు ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాలను నిలదీసే హక్కు విమర్శించే హక్కు నిరసన వ్యక్తం చేసే హక్కు ఉంటుందని విమర్శించగానే నాకు ఓటు వేయ కున్న సరే అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.గ్రామాలలో కులాల పేరుతో ప్రజలను విడగొట్టి తన సొంత డబ్బులతో నిధులు ఇస్తున్నాను చెప్పి డబ్బులు పంచుతూ పంచిన డబ్బులకు చేయించిన పనులకు ఎస్టిమేషన్లు వేయించి కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం ఢిల్లీ చుట్టూ మీ నాయకుల చుట్టూ తిరగడం లేదా అని ప్రశ్నించారు. కామారెడ్డి ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని ఇక్కడ ప్రజలను ఎంత మోసగించాలనో ప్రయత్నం చేసిన తిరగబడతారని, మరో మారు హెచ్చరించారు. రమణారెడ్డికి ప్రజల మీద ఈ నియోజకవర్గ ఓటర్ల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నిధుల పట్ల గాని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామారెడ్డి లో ధర్నా నిర్వహించాలని సూచిస్తున్నాం నాకు ఓట్లే సిరు నేను గెలిచినా నేను ఎమ్మెల్యేను నన్ను ఏం చేస్తారని అనుకుంటున్నావేమో మేము సవాల్ విసురుతున్నాం హౌసింగ్ బోర్డ్ కౌండిన్య కాలని జి ఆర్ కాలనీ లో బహిరంగ చర్చకు సిద్ధ మా అని ప్రశ్నించారు.

## పంట వివరాలు నమోదు చేసుకోవాలి: ఏఈఓ రూప



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** ప్రతి రైతు కచ్చితంగా పంట వివరాలను నమోదు చేసు కోవాలని ఏఈఓ రూప సూచించారు. సోమవారం పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామ శివారు లోని పంట వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ రూప మాట్లాడుతూ.. మంగళవారం, బుధవారం కూడా కాటేపల్లి గ్రామానికి వచ్చి పంట వివరా లను నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంట వివరాలు నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

## మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**జిల్లాలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసిలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం అనంతరం జిల్లాలో వివిధ శాఖలవారీగా చేపట్టిన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి సాధారణ ప్రజాజీవనానికి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, గురుకుల విద్యాలయాలతోపాటు అవసరమైన ప్రాంతాలలో వైద్య క్యాంప్ లను ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చెయ్యాలని అన్నారు. వివిధ శాఖల వారీగా జరుగుతున్న పునరుద్ధరణ పనుల వివరాలను ప్రతిరోజూ అందించాలని అన్నారు.ముఖ్యంగా రేపటి నుండి జిల్లాలో మరో సారి అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు ఎలాంటి సెలవులను లేవని అధికారులు అందరు హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, : సిపిఐ గుంటి వేణు




**ముస్తాబాద్ సెప్టెంబర్ 01 (జనం సాక్షి):**రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర, ప్రభుత్వం విఫలం అయిందని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా బిజెపి ప్రభుత్వం యూరియా బస్తాలు రైతులకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కేంద్ర, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యూరియా కష్టాలు తీవ్రం అయ్యాయని, ప్రతీరోజు యూరియా కోసం రైతులు తెల్లవారుజామున క్యూలో నిల్చోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ప్రతిరోజు సహకార కేంద్రం వద్ద రైతులు బారులు తీరుతూ చెప్పులు పెట్టి గంటల తరబడి లైన్లో నిలుచున్నప్పటికీ స్థానిక బీజేపీ నాయకులు కనీసం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వం కూడా నిలవదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు ఉంటేనే యూరియా ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని వారన్నారు.కొందరు కృత్రిమ కొరత సృష్టించి బయట విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని అడ్డుకట్ట వేసేందుకు సింగిల్ విండో కార్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులకు యూరియా సకాలంలో అందని యెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంత్రి చంద్రన్న మిద్దె నరసన్న,అనవేని బూదన్న, నీరెడ్డి బాలయ్య,చికోటి రాజు, కంచం కిచెన్ అనలేని రాజు, అనంతుల రాజు,నీరటి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయినిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలనిజిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన నలుగురు పోలీసులను అభినందించి, పదోన్నతి చిహ్నాలను జిల్లా ఎస్పీ.అలం కరించారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్గా ప్రమోషన్ పొందిన వారి వివరాలు:బి. వెంకటేశ్వర్లు నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్. రమేష్ గౌడ్ తాడ్వాయి పోలీస్ స్టేషన్ జి. శ్రీనివాస్ బీర్కూర్ పోలీస్ స్టేషన్,డి. దామోదర్ రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కామారెడ్డికి రావడం జరిగింది పదోన్నతి పొందిన పోలీసులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్పీగారు మాట్లాడుతూ:పోలీసు శాఖలో పదోన్నతులు బాధ్యతను మరింత పెంచుతాయి. పదోన్నతులు పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలి. క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుంది. ప్రజల సేవలో నిజాయితీగా పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు దక్కుతుంది. సీనియారిటీ ప్రకారం అందరికీ ప్రమోషన్లు లభిస్తాయి అని తెలిపారు.పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్లు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ, తమపై విశ్వాసం ఉంచిన ఉన్నతాధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కామారెడ్డి వరద బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం కింద నిధులు విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో మంత్రి సీతక్క షబ్బీర్ గారు పంపిన నివేదిక ఆధారంగా నిధులు మంజూరు,కామారెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీ లో 45 కుటుంబాలకు కౌండిన్య కాలనీలో 22 కుటుంబాలకు మొత్తం 67 ఇండ్ల మరమ్మతుకు ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం తరపున 11,500 వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఇదే కాకుండా కామారెడ్డి పట్టణంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు తక్షణ సహాయం కింద 67 కుటుంబాలకు 4000 రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మరియు కామారెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల్లో దాదాపు 60 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి వారికి కూడా 4000 చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ శాసనమండలి కమిటీ మరియు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి పూర్తి వివరాలు పంపించిన తర్వాత నష్టపోయిన కుటుంబాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకుంటామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులంతా రావాల్సిందే

### ఆదేశించిన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

తమ కింది స్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 74 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కాకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన పోచారం

100 ఏళ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ ఉమ్మడి జిల్లాల వరప్రదాయినిగా నిలిచిందని, ఇది ప్రపంచంలోనే ప్రాముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటని తెలిపారు. మొదట్లో నీటి కొరతతో రైతులు ఆందోళన చెందారని, అయితే దేవుని కృపతో కురిసిన వర్షాలతో ప్రాజెక్టు నిండుకుండలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. వానకాలం పంటలతో పాటు రాబోయే వ్యాసంగి పంటలకు కూడా నీరు సమృద్ధిగా ఉందని, రైతులు నిశ్చింతగా సాగు చేసుకోవచ్చని భరోసా ఇచ్చారు. యూరియా సమస్యపై మాట్లాడుతూ.. కేంద్రం నుంచి కావలసినంత యూరియా సరఫరా ఆలస్యమవుతుండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిరంతరఒత్తిడతీసుకువస్తోందని చెప్పారుముందుగా వరి నాట్లు వేసే నిజాంసాగర్, బాన్సువాడ, ఎడపల్లి, బోధన్, వర్ని ప్రాంతాల్లో రైతులు ముందుగానే యూరియాను సేకరించుకోవడంతో పెద్ద సమస్యలు రాలేదని వివరించారు. తాజా వర్షాల కారణంగా కొంతమంది రైతులు నష్టపోయిన విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటోందని, అధికారులు సక్రమంగా వివరాలు సేకరించి లబ్ధి చేకూర్చేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్శనలో జంగం గంగాధర్, నార్ల సురేష్, ఎజాస్, ఆర్.కే. రామకృష్ణ, సయ్యద్ రజావుల్లా, మోహన్ నాయక్, నీటిపారుదల శాఖ ఏఈలు సాకేత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని వివిధ గణేష్ ల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రజక సంఘం వద్ద గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు రజక సంఘం సభ్యులుతెలిపారు.

**సదాశివ నగర్ జనంసాక్షి**



### గణేష్ ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ కాలనీలో అన్నదానం

**ఆర్మూర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్యనారాయణ వ్రతం నిర్వహించి, అన్నదాన ప్రసాదం భక్తులకు పెద్ద ఎత్తున అందించారు.గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో కమిటీ వారు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్, పలువురు ముఖ్యులు హాజరైనారు. సుమారు 2 పైగా భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ కమిటీ అధ్యక్షుడు అమర యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలిసేల గంగాధర్, కోశాధికారి చిన్నారెడ్డి, కమిటీ సభ్యులు నారా గౌడ్, భాస్కర్, కరాటే భోజన్న, శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

### ఆ తాండలో ఏకైక వినాయక మండపం.. ప్రత్యేకత ఇదే.!




**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా తాండవాసులంతా కలిసి హనుమాన్ ఆలయం వద్ద ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నవరాత్రులు గ్రామస్తులందరూ మద్యం, మాంసానికి దూరంగా ఉంటారు. ప్రతిరోజూ సాయంత్రం అన్నదానం నిర్వహిస్తారు. ఈ గ్రామంలో లడ్డూ వేలంపాట మండలంలోనే అత్యధిక ధరతో జరుగుతుంది. ఇక్కడి సంప్రదాయ లాభాన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రతి సంవత్సరం వివిధ గ్రామాల నుంచి లాభాన బంధువులు విచ్చేసి నృత్యంలో పాల్గొంటారు.

# నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుంది

### కలెక్టర్ సత్యప్రసాద్

ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఖమ్మం కలెక్టర్ గా ప్రస్తుతం పని చేస్తున్న ఐఏఎస్ అధికారి అనుదీప్ మనోహర్ గారి కుమారుడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, దురిశెట్టి మనోహర్ తన ఉద్యోగ బాధ్యతలు నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసి విద్యుత్ శాఖలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన కృషి, అంకితభావం సిబ్బందికి ప్రేరణగా ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రతి ఉద్యోగి తమకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా, నిర్వర్తించాలని తద్వారా ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. విరమణ అనంతరం కూడా మనోహర్ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులకు కొంత సమయం ఇచ్చే అవకాశం లభించిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా దొరిశెట్టి మనోహర్ ను జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులు పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్తో ఉన్న అనుబంధాన్ని విద్యుత్ శాఖ అధికారులు పంచుకున్నారు. మనోహర్ నిజాయితీతో సేవలందిస్తూ విద్యుత్ శాఖకే వన్నె తెచ్చారని పలువురు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి మనోహర్ కుమారుడు ఐఏఎస్ అధికారి దుర్శెట్టి అనుదీప్, పలువురు అధికారులు, సహోద్యోగులు మరియు బంధువులు పాల్గొని మనోహర్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.



### ఘనంగా బలరాముని జయంతి వేడుకలు

**సదాశివనగర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** భారతీయ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో మండల గ్రామాల్లో సోవ ంవారం బలరాముని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో భారతీయ కిసాన్ సాంగ్ బలరామని జయంతి సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు. ఉత్తమ రైతు ఆకుల లింగయ్య , ముల్క శ్యామ్ కుటుంబాలను అడ్లూరు ఎల్లారెడ్డి లైన్మెన్ మోబియా నాయక్, నరేష్ లను మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు . పద్మాజివాడి గ్రామంలో బలరాముని జయంతి నీ పురస్కరించుకొని స్థానిక పాల కేంద్రం వద్ద జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు ఎర్రబాటి గంగారెడ్డి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాసరాజు సెక్రటరీ యాల రవీందర్ రైతులు సంతోష్ రెడ్డి, నర్సారెడ్డి, సుబ్బారావు, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి ,సాయికుమార్, గంగారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శివారెడ్డి ,గోపాల్ రెడ్డి ,సంతోష్ రెడ్డి తోపాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చారు నిలబెట్టుకున్నారు

**సదాశివ నగర్ సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** సదాశివ నగర్ మండలంలోని పద్మాజివాడ గ్రామంలో సోమవారం తాజా మాజీ ఎంపీటీసీ జూకోంటి సుజాత ఐ మాస్ లైట్ తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 1,50,000 రూపాయలు ఖర్చు చేసిన గ్రామస్తులకు అర్పణ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాసరాజు, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి , కుంట శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సంజీవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్న నారు.



# పలు ప్రాంతాలలో వరద బాధితులకు సహాయం అందించిన ఐఎంఏ సంఘ సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులు కురిసిన వర్షాలకు కామారెడ్డి పట్టణంతోపాటు ఇతర గ్రామాలలో వర్షాభావానికి తీవ్రంగా నష్టపోయిన బాధితులకు కామారెడ్డి జిల్లా ఐఎంఎస్ సంఘం ఆధ్వర్యంలో రోజువారీ అవసరాల వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఐఎంఏ ప్రధాన కార్యదర్శి అరవింద గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అత్యధిక వర్షపాతం నమోదై, వర్షం తీవ్రంగా కురవడంతో ఇండ్లలోకి నీరు చేరి ఇండ్లలో ఉన్న కట్టుబట్టలతో సహా పూర్తిగా వర్షానికి తడిసి ముద్దు కావడంతో వారికి ప్రభుత్వం నుండి కావలసిన పూర్తి సహాయం తక్కువగా అందడంతో, వర్షాభావం తీవ్రంగా ప్రభావితమైన వరద ప్రభావిత గ్రామాలను ఐఎంఏ సభ్యులు సందర్శించి వారికి కావలసిన సామాగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. రోజువారీ అవసరాలు వస్తువులైన బియ్యం, పప్పు, నూనె, డిటర్జెంట్ సబ్బులు, దుప్పట్లు, తువ్వాలు, వేసుకొనే దుస్తులు: చీరలు, లుంగీలు, టీ-షర్టులు తదితర వాటిని అందించడంతో వాటిని అందుకున్న బాధితులు మీరు మాకు ఇంత సాయం చేస్తున్నందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు అన్నారు..ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త స్వర్ణ లత, జీవదాన్ పాఠశాల బృందం, ఐఎంఏ సభ్యులు ప్రముఖ న్యూరోజారాలజిస్ట్ డాక్టర్, గిరెడ్డి రవీందర్ రెడ్డి, డాక్టర్ అనూష , పవన్ ఐఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయం లో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయిం చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకో వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు



తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేట్ లెట్స్ అందించి ప్రాణాలు రక్షించిన సాందీపని లెక్చరర్ ప్రశాంత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** అంచనూర్ గ్రామానికి చెందిన రజిత అనే 42 సంవత్సరాల మహిళకు ఆదివారం రాత్రి ప్లేట్ లెట్స్ 15000 లకు వచ్చాయి గవర్నమెంటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది




అత్యవసరంగా స్పందించి ప్లేట్ లెట్స్ అవసరం అనే సమాచారం తెలుసుకొని సాందీపని డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు ప్రశాంత్ ఆ మహిళకు కావలసిన %ూదీ%ం ఎస్ డి పి ప్లేట్ లెట్స్ ని అందజేయడం జరిగింది.

# గృహ నిర్మాణ పనులలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** జిల్లాలో నూతన గృహ నిర్మాణ పనులను చేపడుతున్న ఇంటి యజమానులు, బిల్డర్లు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్, మార్బుల్ పనులకు స్థానిక యూనియన్ కార్మికులనే నియమించుకోవాలని శ్రీ రాజరాజేశ్వర టైల్స్ అండ్ మార్బుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం, సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి కోరారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానికేతర కార్మికులు తక్కువ ధరకు పని చేయడానికి ముందుకు వస్తున్నప్పటికీ, వారి పని నాణ్యత ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నాసిరకం పనుల వల్ల ఇంటి యజమానులకు ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని, పని మధ్యలో వదిలివెళ్లిపోవడం, సమస్యలు తలెత్తినప్పుడు అందుబాటులో లేకుండా పోవడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసు కుంటున్నాయని వారు తెలిపారు. స్థానిక యూనియన్‌లో సభ్యులుగా ఉన్న కార్మికులను నియమించు




కోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, స్థానిక కార్మికులు తాము చేసే పనికి పూర్తి బాధ్యత తీసు కుంటారన్నారు. ఒకవేళ భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. ఈ పద్ధతి ద్వారా ఇంటి యజమానులు సుదీర్ఘకాలం పాటు భరోసా పొందవచ్చని, నాణ్యమైన పనికి హామీ లభిస్తుందని పేర్కొన్నారు. పని కోసం పెదపల్లికి వచ్చే ఇతర ప్రాంతాల కార్మికులు సైతం స్థానిక యూనియన్‌లో చేరి సహకరించాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు. దీనివల్ల కార్మికులందరికీ ఒక వేదిక ఏర్పడుతుందని, పని నాణ్యత, పారదర్శకత మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.%జ%ఈ నిర్ణయం ద్వారా స్థానిక వృత్తులకు మద్దతు లభిస్తుందని, సమాజంలో సౌభ్రాతృత్వం కూడా పెంపొందుతుందని అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి గడ్డం తిరుమల్, ప్రచార కార్యదర్శి మిరినల రవీందర్ రావు, ఉప్పు వెంకటేశ్వర్లు, భరణి రమేష్, గడ్డం శేఖర్, ఇరువురాళ్ల అంజి, కొండి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనులి మర్యాద పూర్వకంగా కలిశారు.

## సెప్టెంబర్ 2న ఫోటో స్టూడియోలో బంద్

**◆ నేడు ఫోటో స్టూడియోల బంద్ ◆ పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 2 మంగళవారం ఫోటో స్టూడియోలు, కలర్ ల్యాబ్ లు, ఫోటో ఫ్రేమ్స్





షాపులు, ఫోటో ప్రింటింగ్ అనుబంధ రంగాల సంస్థలు బంద్ పాటిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ లు ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ముడీ సరుకులు, ఫోటో స్టూడియోల నిర్వహణ భారం పెరిగినందున నూతన రేట్ల అమలు కొరకు జిల్లా వ్యాప్తంగా ఒక రోజు ఫోటో స్టూడియోల బంద్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని,జిల్లా ప్రజలు బంద్ కు సహకరించాలని కోరారు.

## పిఆర్ టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పీఆర్ టీయూ తెలంగాణ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాతూరి రాజిరెడ్డి, పరిశీలకులు రాజేశ్వరయ్య చారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూలిపాక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పలువులు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జాడి మహేష్, నర్సింగరావు, గోపాల్, దేవేందర్, ప్రభాకర్, సంజీవ రెడ్డి, జయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## బదిలీపై వెళ్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి ఘనంగా వీడ్కోలు

**నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారికి ఘన స్వాగతం**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ పదోన్నతిపై ఇటీవల



మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన శంకర్ ను, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన**

**నష్టం వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులకు ఆదేశం**





**బోధన్, సెప్టెంబర్ 01 ( జనంసాక్షి ) :**
జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన బోధన్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. గోదావరి ఉధృతి వల్ల నవీపేట్ మండలం యంచ, అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవాహం దాటికి కొట్టుకుపోయిన పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటిని పరిశీలించారు. వరద నీటిలో మునిగి ఇసుక మేటలు వేసిన వరి, మొక్కజొన్న, సోయా, పసుపు పంటలను పరిశీలించారు. కోస్లీ పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని గమనించారు. వరదల వల్ల వాటిల్లిన నష్టం గురించి, ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాధిత రైతులు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే, కలెక్టర్లకు పరిస్థితి తీవ్రతను వివరిస్తూ ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత రైతులు, ప్రజలకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తి గోదావరి పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. నాలుగు రోజులుగా వరి పైరు, ఇతర పంటలు నీట మునిగి ఉండడం వల్ల చేతికందే పరిస్థితి లేకుండాపోయిందని అన్నారు. సమగ్ర వివరాలతో కూడిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. కాగా, వరదల వల్ల వాటిల్లిన పంట నష్టం వివరాలను ఒక్క ఎకరం కూడా తప్పిపోకుండా పక్కాగా సేకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేసి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అండగా నిలవాలని హితవు పలికారు. కాగా, వరద తాకిడికి గురైన పంటల విషయంలో వ్యవసాయ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ, పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**వీణవంక సెప్టెంబర్ 1(జనంసాక్షి)**
వీణవంక రిజర్వేషన్లు 42 శాతం కల్పించే విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అమలుపై హర్షం వ్యక్తం చేసిన జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్ ఆదివారం రోజున అసెంబ్లీలో చారిత్రాత్మకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినమంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు,రాష్ట్ర మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నల్లగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి పంచాయతీరాజ్ చట్టం 2018 పురపాలక చట్టం 2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు వాటిని అసెంబ్లీలో ఆమోదించడం ప్రతిపక్షాలు దీనికి మద్దతు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.

## తప్పుడు వార్త రాసిన జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు రద్దు

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన కే. మల్లేష్ యాదవ్ ప్రస్తుతం విజయ క్రాంతి దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు విజయక్రాంతి దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ , అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్త పై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. విజయక్రాంతి దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవ మని, ఖమ్మంపల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్య లో అందించారని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థ కు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్, అక్రిడిటే షన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నానో యూరియా ను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. రైతులు డిఏపి పొటాష్ ఎరువులు వాడకుండా యూరియా నే విపరీతంగా వాడుతున్నారని, దీని వలన పంట, నేల మరియు వాతావరణము ఏర్పడుతుందని, యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదను ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చళ్ళుతున్నారని, ఇలా చల్లడం వలన, మొక్కకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు.వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చుని, జిల్లాలో ప్రభుత్వ చోరువతో ఇట్టి నానో యూరియాం 500 ఎంఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగబడులు పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ

స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు.గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు.నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు.వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెల్లం వెంకట్రావు, సోయం బాబురావుల దిష్టిబొమ్మలు దగ్ధం




**బోధన్, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :**
తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులు సుప్రీంకోర్టులో లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని దాఖలు చేసిన పిటిషన్ ను వ్యతిరేకిస్తూ సోమవారం గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రిజర్వేషన్లు భారత రాజ్యాంగం మాకు కల్పించిన సామాజిక జన్మ హక్కు అని, రిజర్వేషన్ల జోలికొస్తే పార్టీ ఏదైనా, నాయకుడు ఎవడైనా చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. లంబాడీలపై రేవంత్ రెడ్డి కొంగ జపము, కపట నాటకమును లంబాడీలు తెలుసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. యావత్ తెలంగాణ బంజారా ప్రజలను మోసం చేసే ఉద్యేశంతో వారి సొంత రాజకీయ ప్రయోజనాల కోసం లంబాడీలను అన్యాయం చేస్తే ఊరుకోమని ఆయన తీవ్రంగా ఖండించారు. సుప్రీం కోర్ట్ లో వేసిన పిటిషన్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ లంబాడా ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని పరిగణలోనికి తీసుకొని వారిద్దరినీ వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి తెలంగాణ బంజారా ప్రజలకు న్యాయం చేయాలని, ఇంతవరకు ఒక్క లంబాడా ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా పది శాతం రేజర్వేషన్ అమలు చేయకుండా ఇలాంటి వారిని ప్రోత్సహిస్తూ ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇలాంటివారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎస్టీలకు తగిన స్థానం కల్పించకుంటే రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతామని జాదవ్ ప్రవీణ్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు విశ్వనాథ్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, ఎడపల్లి మండల ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు గంగాధర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పాతలోత్ శ్రీనివాస్ నాయక్, ఎడపల్లి మండల నాయకులు ఇంద్రవత్ బాలు నాయక్, అశోక్ నాయక్, రవి నాయక్, హరీష్ నాయక్ తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.



## ఇండియన్ నేవిలో ఉద్యోగం సాధించి శిక్షణ పూర్తి చేసుకుని స్వగ్రామానికి వచ్చిన పానుగంటి అభినవ్

**వీణవంక సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**

వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన పాను గంటి పోశయ్య శారద దంపతుల ప్రథమ పుత్రుడు పానుగంటి అభినవ్ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో విద్యా బోధన పూర్తి చేసుకొని పై చదువుల కొరకు హైదరాబాద్ ఘట్కేసర్ లో ఆ తర్వాత ఘట్కేసర్ లో శ్రీనిధి ఇనిస్ట్యూట్ లో బీటెక్ పూర్తి చేసుకొని ఇటీవల ఇండియన్ నావిలో పరీక్షలు ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు ఇండియన్ నావి తాళం లో ఉద్యోగం సాధించి ఒడిస్సా రాష్ట్రంలోనాలుగు నెలల కాలపాటు శిక్షణ పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సంద ర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శాలువా సత్కరించి పూలగుచ్ఛం అందజేశారు.మాజీ వార్డు మెంబర్ బిజెపి నాయకులు ఈదునూరి కుమార్ మాట్లాడుతూ కొండపాక గ్రామానికి చెందిన యువత చెడు వ్యసనాలకు మద్యం డ్రగ్స్ కు లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మీ అమ్మానాన్న కన్న కలలు నెరవేర్చాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడిపెల్లి సతీష్, పూరెల్ల కుమార్,అంబాటి చందు,మిడిదొడ్డి మధు,కత్తి సురేష్, తోపాటు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా రాష్ట్ర రోక పిలుపు

**కథలాపూర్, సెప్టెంబర్ 1(జనంసాక్షి)**

కథలాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేయునది వేములవాడ నియోజకవర్గ అన్ని మండలాల్లో మంగళవారం రోజున ధర్నాకు పిలుపులికాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు , నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు మంగళవారం రోజు అనగా ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో 10.00 లకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. కావున పార్టీ శ్రేణులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని మండల బి ఆర్ యస్ పార్టీ కోరుతున్నాము.

## స్కూల్ అసిస్టెంట్ అంకతి లింగరెడ్డి కీ సన్మానం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1, (జనం సాక్షి)**

మెట్ పల్లి పటణం లోని కళనగర్ లో ఇటీవల పదోన్నతి పోందిన స్కూల్ అసిస్టెంట్ బైయలోజికల్ సైన్స్ అంకతి లింగరెడ్డి ని సోమవారం న్యాయవాది అలాల శంకర్,యామపుర్ సహకారసంఘం చైర్మన్ లు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందటంపట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సహకారసంఘం డైరెక్టర్ గుజ్జె గంగాధర్, రాధరపు దేవదాస్, అరె రమేష్, పుప్పాల నాగేష్, అంకతి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో జనం సాక్షి ( సెప్టెంబర్ 1)**

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా



అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తోన్న బస్టాండ్

**◆ఇబ్బందులు పడుతున్న ప్రజలు ◆పట్టించుకోని అధికారులు**



**ముత్తారం సెప్టెంబర్ 01(జనంసాక్షి)**

నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలకు ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని బస్టాండ్ చెరువుగా మారిపోయింది. దానితోపాటు బస్టాండ్ పక్కన ఉన్న సీసీ రోడ్డు పైన వర్షపు నీరంతా ఆగడంతో ఆ నీరు అంత బస్టాండులోకి చేరడం వల్ల ప్రయాణికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండులో బస్ కోసం ఎదురుచూసి ప్రయాణికులు కనీసం నిలబడే వీలు లేకపోవడంతో వర్షాలకు చెట్ల కింద కూర్చుంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు అంటున్నారు.అంతేకాకుండా బస్టాండ్ నుండి ఎస్సి కాలనికి వెళ్లే సిసి రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఆరోడ్డు పైన చిన్నపాటి వర్షం కురిస్తేనే వరద నీరంతా బస్టాండ్ తోపాటు సీసీ రోడ్డు కూడా చెరువు మారిపోయిందాని గ్రామస్తులంటున్నారు.ఈ సమస్య పరిష్కరించాలని ఎన్నోసార్లు గ్రామ కార్యదర్శి తో పాటు ఉన్నత అధికారులకు ఎన్ని చెప్పిన కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చోరువ తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కథలాపూర్ లో ఎంఆర్పిఎస్ గద్దెని పరిశీలించిన మంద కృష్ణ మాదిగ

**గ్రామ గ్రామాన ఎంఆర్పిఎస్ గద్దేనీ నిర్మించాలని పిలుపునిచ్చిండు**

**కథలాపూర్,సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**

కథలాపూర్ మండలకేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ మందకృష్ణ మాదిగ కోరుట్ల నియోజకవర్గంలోని వికలాంగుల, వృద్ధుల, వితంతువుల,పెన్షన్ల పెంపు సన్నాహక సమావేశానికి వెళ్తూ కథలాపూర్ మండలంలోని ఇటీవల నిర్మించిన ఎమ్మార్పీఎస్ జెండాగద్దెను పరిశీలించడం జరిగింది మరియు ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా గద్దెనిర్మానం చేపట్టాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు ఈనెల తొమ్మిదో తారీఖున హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగు వికలాంగుల, వృద్ధులు మరియు వితంతువులు పెన్షన్ పెంపుదల కార్యక్రమానికి అధిక సంఖ్యలో వృద్ధులు మరియు వికలాంగులు బీడీ కార్మికులు గీత కార్మికులు మరియు చేనేత కార్మికులు ఒంటరి మహిళలు వితంతువులు పాల్గొని ఆ యొక్క సభని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మారంపెల్లి వినోద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కాశవత్తుల లక్ష్మీరాజం మాదిగ మరియు నల్ల గంగారెడ్డి సింగారం సాయిలు ఆరే శివ ప్రభాకర్ నరేందర్ వినీత్ సాయి రామ్ వివిధ పార్టీ నాయకులు మరియు వివిద కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు





## జూలపల్లి లో సామూహిక కుంకుమ పూజలు

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు సోమవారం అర్చకులు గడియారం వేణు మంత్రోత్సవాల మధ్య సామూహిక కుంకుమ పూజలు భక్తి శ్రద్దల మధ్య నిర్వహించారు. గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.

## యరియా కోసం రోడ్ ఎక్కిన రైతులు



ముస్తాబాద్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో రైతులు యురి యా కోసము గత 15 రోజుల నుండి ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని. ప్రధాన రహదారిపై రైతులు మహిళలు మండలంలోని గ్రామస్తులు ముక్కుమూడిగా తరలివచ్చి దాదాపు 30 నిమిషాలు పైన రోడ్డుపై బైఠాయించి రాస్తరోక చేశారు. మండల కేంద్రంలో రైతులు ఊరియా కోసం స్ధానికస్థానిక ఎస్సై గణేష్, తాసిల్దార్ సురేష్ రైతులతో మాట్లాడి శాంతిభ చేశారు.

## ఏడి ఈ దురిశెట్టి మనోహర్ పదవి విరమణ

**కథలాపూర్,సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**



కథలాపూర్ మండల కేంద్రంలో ఏ ఈ గా పనిచేసి ప్రమోషన్ మీద ఏ డి ఈ గా బాధ్యతలు నిర్వహించిన ఏ డి ఈ మనోహర్ ఆదివారం రోజున పదవి విరమణ పొందిన దురిశెట్టి మనోహర్ నీ మండల కేంద్రంలోని ప్రస్తుతం ఏఈగా పనిచేస్తున్న దివాకర్ రావు మరియు భూషణరావుపేట గ్రామ రైతులు మామిడిపల్లి శేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ఈ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఏ డి ఈ మనోహర్ నీ పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు..

- అనుమతిలేని డ్రోన్స్, డీజే సౌండ్స్‌పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.మద్యం సేవించి వీధుల్లో..రోడ్లపైన అసభ్యపదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని,మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈకాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు..**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్దకాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలపరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బీఎన్ఎస్-223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ) నుండి (ఎఫ్), 22 (2) (ఏ) అండ్ (ఎ), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నంబర్ 9వ పోలీస్ సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-09-2025 ఉదయం 6:00 నుండి 01-10- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదని సీపీ పేర్కొన్నారు.పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బందల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని,శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.




# యువత వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి..

- సింగరేణి పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాతవాహన యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ హాజరై విద్యార్థులు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, సమాజంలోని చెడును పారద్రోలాలని, యువత దేశాభివృద్ధిలో ప్రముఖపాత్ర వహించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి విశిష్టఅతిథిగా సింగరేణి పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి హాజరై యువత సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకూడదని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.గోదావరిఖనికి చెందిన యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసికి చెందిన విక్టర్,ప్రముఖ న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యాట ప్రసాద్, సాంబశివరావు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్, దామెరకొండ శంకర్, వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే నెరవెర్చాలి..

## బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి..



**రామగుండం, జనంసాక్షి :**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ. సోమవారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్యర్తలతో కలిసి ఆందోళన చేపట్టి. స్థానిక తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆమె మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు నేటికీ అమలు కాలేదని.మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు.స్థానిక ప్రజల డిమాండ్ మేరకు గోలివాడ గ్రామ శివారు గోదావరి నదీ వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని.ఎల్లంపల్లి భూ నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలని. రైతులకు సకాలంలో యూరియా. ఎరువులు అందేలా చూడాలని. అసంబ్లీ ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మఖాన్‌సింగ్,ఎఫ్‌సిఐ బాదితులకు గెలిచిన నెలరోజుల్లోనే. బాధితులకు డబ్బులు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఎఫ్‌సిఐ బాధితులను పట్టించుకున్న పాపానపోలేదని బాధితులకు వెంటనే డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, మండల అధ్యక్షులు మేరుగు నరేష్, ఊరగొండ అపర్ణ, కుడుముల సంజీవ్, సిలువేరు అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్‌జీ-వన్‌లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత..

## వివరాలు వెల్లడించిన జీఎం డి.లలిత్‌కుమార్..



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకత వివరాలను జీఎం డి.లలిత్‌కుమార్ వివరాలు సోమవారం వెల్లడించారు.ఆర్‌జీ-1 ఏరియాలో ఆగస్టు మాసంలో 2,93,500 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికిగాను 3,33,515 టన్నులతో 114శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణతో పని చేసి 114శాతం ఉత్పత్తి సాధించినందున వారిని జీఎం అభినందించారు.అదే విధంగా గత నెల 31వ తేదీ నాటికి ఈ సంవత్సరానికిగాను 18,07,800 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికిగాను 15,94,014 టన్నులతో 88 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఆర్.జి.1 ఏరియా పరిధిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రామగుండం ఏరియా-1 ప్రభావిత గ్రామాలు సుందిళ్ల, సింగిరెడ్డిపల్లి,లింగాపూర్ గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించామన్నారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ ఉపరితల గనిలో 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ-ఫిజిబుల్ రిపోర్ట్, డిటైల్డ్ ప్రాజెక్ట రిపోర్ట్‌లను త్వరితగతిన వ్యాప్‌కో సంస్థ ద్వారా పూర్తి చేసి సింగరేణి సంస్థకు ఇచ్చామని జీఎం పేర్కొన్నారు.దేశం.. సింగరేణిలోనే మొట్టమొదటి సారిగా సుమారు రూ.4000వేల కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ ప్రాజెక్ట్ అని తెలిపారు.దీని ద్వారా పగలు సోలార్ విద్యుత్ ద్వారా క్వారీలోని నీటిని ఉపరితల స్టోరేజ్ ట్యాంక్‌లలోకి పంపి రాత్రి వేల క్వారీలోకి వదలటం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో ఇప్పటి వరకు 1912 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అవగా 1648 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని,అదే విధంగా 144 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు. 14 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగింది.ఇప్పటి వరకు ఆర్.జి - 1ఏరియాలో మొత్తం 1806 మందికి లబ్దిచేకూరటం జరిగిందని జియం తెలిపారు.సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 6266 మందికి మెడికల్ కార్డ్‌లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిందని జీఎం తెలిపారు.వాటిలో 5769 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారు.రామగుండం రీజియన్ నందు ఇపి ఆపరేటర్స్ గ్రేడ్ సి నుండి గ్రేడ్ బి ప్రమోషన్ కోసం సర్కిలర్ ను గనులకు పంపటం జరిగింది.అదే విధంగా కంపెని స్థాయిలో ఉన్నటువంటి ఇపి సీనియర్ గ్రేడ్-ఎ మెకానికల్,ఎలక్ట్రికల్ గ్రేడ్-ఎ ఖాళీలను భర్తీ త్వరలో పూర్తి చేయుటకు ప్రణాలికలు చేయటం జరిగిందని పేర్కొన్నారు.సమిష్టి కృషితో అందరం కలిసికట్టుగా ఆర్‌జి.1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించుకోవాలని సూచించారు.ఈ సంవత్సరం కంపెనీ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా, రక్షణతో ఉత్పత్తి చేసి కంపెని అభివృద్ధిలో అందరం భాగాస్వాములము కావాలి జిఎం కోరారు.

# కెసిఆర్ లక్ష కోట్లు దొసుకోవడానికే కాళేశ్వరం కట్టారు

## మిడ్ మానేరులో నీళ్లు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టువే, కాళేశ్వరం నీళ్లు కావు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 01, (జనంసాక్షి) :** కెసిఆర్ లక్ష కోట్లు దొసుకోవడానికే కాళేశ్వరం కట్టారని, మిడ్ మానేరులో నీళ్లు శ్రీరామ్ సాగర్ ప్రాజెకుటువని కాళేశ్వరం నీళ్లు కావని కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్‌లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ మధ్య కురిసిన వర్షాలతో మిడ్ మానేరు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీటితో నిండి పోతే కాళేశ్వరం నీళ్లతో నిండి పోయిందని బిఆర్ఎస్ నాయకులు మిడ్ మానేరు వద్ద ప్రెస్ మీట్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు సుభాష్ ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన మాటలు అన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ చెప్పిన మాటలే అని అన్నారు. సుభాష్ నీకు దమ్ము, ధైర్యం ఉంటే వాహనంలో కాళేశ్వరం వద్దకు తీసుకపోయి చూపిస్తామని అవి కాళేశ్వరం నీళ్లా అని వారు సవాల్ చేశారు. గత పది సంవత్సరాలుగా సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేటిఆర్ చేసింది ఏమిటంటే దళితులను ఇసుక లారీల కింద చంపివ్వడం, ఇసుక లారీలను అడ్డుకుంటే వారిని ఇబ్బందులకు గురిచేయించడం చేశారన్నారు. బిఆర్ఎస్ గురించి గొప్పలు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై లేనిపని ఆరోపణ చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్‌ను పాతాళ లోకంలో తొక్కుతామని బిఆర్ఎస్ నాయకులు మాటిమాటికి అంటుంటే ప్రజలే వారిని రాబోయే ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కారని వారు అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య , మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు వంగ మల్లారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, కదిరే శ్రీనివాస్‌గౌడ్, మధు యాదవ్, గంట బుచ్చగౌడ్‌లు పాల్గొన్నారు.




## పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఆవిర్భావ వేడుకలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి ప్రధాన తపాలా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద మాట్లాడుతూ, తపాలాశాఖ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన స్వల్పకాలంలోనే డివిజన్ పరిధిలో రెండులక్షల 50వేల పొదుపు ఖాతాలు తెరవడం జరిగిందని, డివిజన్ పరిధిలోని ప్రతి పోస్టాఫీసులో డిజిటల్ చెల్లింపులు, ప్రమాదభీమా, ఆరోగ్యభీమా, బాలల ఆధార్, మొబైల్ నెంబర్ నమోదుతో పాటు ఇంటివద్దకే బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో సహాయక సూపరింటెండెంట్ గీద కిరణ్ రెడ్డి, గౌరవ్ కుమార్, పోస్టల్ ఇన్సుపెక్టర్ అరికిల్ల నరేశ్, పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తోర్తి రాజేశ్, హెడ్ పోస్టుమాస్టర్ శ్రీనివాస్, తపాలాసిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**పెద్దపల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చేస్తూ జీవితంలో 30యేళ్ళపాటు సేవకు అంకితమవుతున్న ఉద్యోగుల పెన్షన్ వర్తింపజేయకపోవడం దారుణమని రెవెన్యూ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేటులో రెవెన్యూ ఉద్యోగులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగుల గుండెవంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల వెంట ప్రభుత్వం ఉందనే భరోసా కల్పించాలని మహేష్ కోరారు. ఈ నిరసనలో నాయకులు సుమన్, రాజిరెడ్డి, సంతోష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీని విమర్శిస్తే సమస్యలు పరిష్కారంకావు..

**- విమర్శలతో యాజమాన్యం, ప్రభుత్వం లాభపడుతుంది..**

**- ప్రాధాన్యత క్రమంలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తున్నాం..**

**- సొంత ఇంటి పథకం..మారుపేర్ల సమస్య పరిష్కారం ప్రభుత్వ పరిధిలో ఉంది..**

**- ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య, రాజ్‌కుమార్..**

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసిని విమర్శించడమే కొన్ని యూనియన్‌లు పనిగా పెట్టుకున్నాయని, ఏఐటియుసిని విమర్శించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని, దానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా పైరవీలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావుభవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో గత ఆరు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తే, ప్రతిపక్ష యూనియన్ లు యాజమాన్యం సంకలోసొచ్చి అడ్డు కున్న ఈ సంఘాలు కార్మికుల హక్కుల కోసం సంస్థ పరిరక్షణ కోసం కృషి ఏఐటియుసిని విమర్శించే అర్హత లేదని వారు పేర్కొన్నారు. గత పన్నెండు సంవత్సరాల పాటు టిబిజికేఎస్ గుర్తింపు సంఘంగా ఉంటే, కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్ సమావేశాలు జరుపకుంటె ఏరోజు కూడా విమర్శలు చేయని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసిపై అనవసరపు విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నాయని వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం పని చేస్తున్న ఏఐటియుసి విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు,నాయకులు సయ్యద్ సోహెల్, తాల్లపెల్లి మల్లయ్య, ప్రీతం, పర్లపెల్లి రామస్వామి, బుర్ర భాస్కర్, సిరిసిల్ల మల్లేష్, ఆర్.రాజేశ్వరరావు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 01, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆలకుంట శివ అనే వ్యక్తి సోమవారం ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కె. రాహుల్‌రెడ్డి తెలిపారు. తిమ్మాపూర్ గ్రామ చౌరస్తా సమీపంలో ఇసుకను ట్రాక్టర్‌లో నింపి తరలిస్తుండగా హెడ్ కానిస్టేబుల్ ఎస్కే షెబ్బీర్ హుస్సేన్ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. కేసు నమోదు చేసుకొని సిరిసిల్ల కోర్టులో ఆలకుంట శివను హాజరుపరుచగా సిరిసిల్ల మేజిస్ట్రేట్ శివకు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఎవ్వరైన ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి ఇసుక అక్రమదారులను హెచ్చరించారు.

## పదోన్నతి పొందిన ఏఎస్ఐకి సన్మానం

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 01, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాజా మజార్ హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదవి పొందినందున సోమవారం ప్రముఖులు పోలీస్ స్టేషన్‌లో సన్మానం చేశారు. హెడ్ కాన్సిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ఇదే పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా బాధ్యతలు మజర్ హుస్సేన్ స్వీకరించడం జరిగింది. ఏఎస్ఐని లింగాల రాజు, గొరిటిపెల్లి శ్రీనివాస్, దరిపెల్లి రమేష్, భగవత్,వెంకట్‌రెడ్డిలు సన్మానించారు.




## పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాళ్లపల్లి మనోజ్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 01(జనంసాక్షి) :** మండలం లోని కనుకుల,తొగ్గరాయి, రామునిపల్లి, గట్టేపల్లి గ్రామాల్లో సోమవారం, వినాయక మండపాలు దర్శించుకుని జిల్లా పరిషత్ బీసీ రిజర్వుఆశావహ అభ్యర్థి తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట సింగిల్ విండోచైర్మన్ జూపల్లిసందీప్ రావు,మాజీ ఎంపీపీ పాల రామారావు, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్ సీనియర్ నాయకులు మొల్గురి అంజయ్య గౌడ్ తో పాటుఅన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. విగ్నేశ్వరుని దయ సుల్తానాబాద్ మండల ప్రజలందరిపై ఉండాలని కోరారు.

